## నేడు నామినేషన్ పత్రాలను అభ్యర్థులు రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి

రామాయంపేట(శుభోదయం న్యూస్):



ఎంపీటీసీ,జడ్పీటీసీ 2వ సాధారణ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ పత్రాలను జడ్పీటీసీకి సంబంధించినవి రామాయంపేట మండల పరిషత్ కార్యాలయంలో గల రిటర్నింగ్ అధికారికి,ఎంపీటీసీలకు సంబంధించిన నామినేషన్ పత్రాలను ఐకెపి కార్యాలయంలో గల రిటర్నింగ్ అధికారికి తేదీ 09/10/2025 నుండి తేది 11/10/2025 వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 వరకు అందజేయాలి.కావున మండలంలోని ఎంపీటీసీ జెడ్పిటిసిలకు సంబంధించిన అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సమర్పించాలని మండల ఎంపీడీవో శాజీలోద్దీన్ తెలియపరచారు.

## పర్వతాపూర్ బ్రిడ్జిని పరిశీలించిన కేంద్ర అధికారుల బృందం

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామ సమీపంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల వల్ల తెగిపోయిన బ్రిడ్జిని వరదల వల్ల ఇసుక మేటలు వేసిన వరి పంట పోలాలను మండల తహసిల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,కేంద్ర అధికారుల బృందం వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేయడం కోసం పరిశీలించారు.వారి వెంట మెదక్ ఆర్డీఓ రమాదేవి,తూప్రాన్ ఆర్డీఓ మరియు నోడల్ అధికారి జయచంద్రారెడ్డి,మండల తహసిల్దార్ రజనీకుమారి రూరల్ ఆర్ఐ గోపి జిల్లా అధికార యంత్రాంగం రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు


రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో బుధవారం నాడు టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు,హౌసింగ్ ఏఈ హరిత ఆధ్వర్యంలో మున్సిపాలిటీకి చెందిన కోతి ప్రసన్న,పిట్టల స్వరూప,పిట్టల శోభ,రొయ్యల లక్ష్మి నలుగురికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చౌదరి సుప్రభాత రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణాలు అందరు చేపట్టాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ హరిత వార్డు అధికారులు శ్రీకాంత్,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ విగ్రహానికి పలాభిషేకం చేసిన ఆవుల రాజిరెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి - బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని యశ్వంతరావుపేట గ్రామంలో గాంధీ జయంతి నాడు కొంతమంది దుండగులు భారత జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన చోట నూతన గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి బుధవారం నాడు మహాత్మ గాంధీ విగ్రహానికి పలాభిషేకం చేసి, పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దేశానికి స్వాతంత్ర్యం అందించిన మహానుభావుడి విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణం. ఇలాంటి చర్యలు సమాజంలో కలహాలను రేకెత్తిస్తాయి. ప్రతి ఒక్కరూ గాంధీజీ చూపించిన అహింసా మార్గాన్ని అనుసరించాలని" పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి తో పాటు పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

**ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులు పంపిణీ చేయాలి**

జుక్కల్, ఆర్ సి ప్రతినిధి - సయ్యద్ అతిక్ (శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా, జుక్కల్ నియోజకవర్గం, పిట్లం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ యస్ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని పిట్లం మండలం లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే మాట్లాడారు. కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి జడ్పీటీసీతో పాటు ఎంపీటీసీ, సర్పంచ్ వార్డుమెంబర్ పదవులను కైవసం చేసుకోవాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకే టిక్కెట్లు వస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు, నమ్మే పరిస్థితిలో లేరని కష్టపడి పనిచేస్తే.. బి ఆర్ యస్ పార్టీ ని గెలిపిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీలు అమలు చేయలేదని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ అందించాలని హన్మంత్ షిండే అన్నారు. రైతులకు ఎన్నో గోసలు పెడుతున్నారు. యూరియా కొరకు పడిగాపులు కాస్తున్నారు.కెసిఆర్ ప్రభుత్వం లో ఏనాడు రైతు కంట నీరు రాలేదని రైతులకు సంతోషం ఉంచిన నాయకులు కెసిఆర్ మాత్రమే అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా మాజీ చైర్మన్ దాపేధర్ రాజు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ లు, మాజీ జడ్పీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, సొసైటీ చైర్మన్ లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం







తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్):

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణంగా మద్దతిస్తున్నట్లు, బీసీ ప్రజా చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు యానమాల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. బుధవారం కంటోన్మెంట్ డైమండ్ పాయింట్ లోని గాయత్రి గార్డెన్ లో మందకృష్ణ మాదిగ ను శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని మందకృష్ణ మాదిగ తీవ్రంగా ఖండిస్తున్నారని, మందకృష్ణ మాదిగ చేపట్టే నిరసన కార్యక్రమానికి, బీసీ ప్రజా చైతన్య వేదిక సంఘం తరపున సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని బిసి చైతన్య వేదిక జాతీయ కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్ గా తీసుకొని, పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి, ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరువతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై ఎమ్మార్పీఎస్ చేస్తున్న నిరసన కార్యక్రమాలకు తమ సంఘం పూర్తిగా సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం**

తెలంగాణ, స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):





మానవత విలువలను ఉన్నతమైన ఆదర్శాలను బోధించి రామాయణం మహాకావ్యాన్ని రచించిన గొప్ప ఆదికవి వాల్మీకి మహర్షి అని, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం అన్నారు. వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను హైదరాబాదు గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ స్టేట్ వైస్ చైర్మన్ వినోద్ సింగ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ గ్రేటర్ హైదరాబాద్ వైస్ చైర్మన్ కరణ్ సింగ్ ల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ... వాల్మీకి మహర్షి భారతీయ ఋషుల్లో ప్రముఖులని ఆయన రామాయణాన్ని రచించడంతో "ఆదికవి"గా ప్రసిద్ధి చెందారనీ అన్నారు. వాల్మీకి అసలు పేరు రత్నాకరుడు. ఆయన చిన్నప్పుడు అడవిలో ఒక వేటగాడి చేత పెరుగుతాడు. చాలా సంవత్సరాలు తపస్సు చేసి వాల్మీకిగా మారుతాడని, తర్వాత బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై "రామాయణం" రచించమని ఆశీర్వదించాడు. అతని జీవితం, అనుభవాలు సమాహరించి వాల్మీకి 'రామాయణ' ఇతిహాసాన్ని 24,000 శ్లోకాలతో రచించాడని తెలిపారు. ఈ సందర్భంగా వినోద్ సింగ్, కారణ్ సింగ్ లు మాట్లాడుతూ... వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాదులో వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వేడుకలకు హాజరై వాల్మీకి మహర్షిని స్మరించుకొని ఘనంగా నివాళులర్పించినట్లు తెలిపారు. వాల్మీకి మహర్షి తన జీవితాంతం దక్షిణ భారతదేశం, నల్లమల అడవి ప్రాంతాల నుండి, శ్రీలంక వరకూ పయనించాడనీ. ఆయన రచించిన రామాయణము భారత సంస్కృతి, ధర్మం, కుటుంబ విలువలకు మార్గదర్శకంగా నీలిచాయని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి జీవితం మార్గదర్శకంగా నిలిచింది. ఆయన రచన మన జీవితాల్లో మార్గదర్శినా, సాంస్కృతిక ప్రేరణగా నిలిచి ప్రజలకు ఆదర్శంగా ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామేష్, టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ ప్రెసిడెంట్ జలపల్లి నరేందర్ లు మాట్లాడుతూ... రామాయణ మహాకావ్యంతో ధర్మ మార్గాన్ని చూపిన వాల్మీకి మహర్షి సర్వ ప్రజానీకానికి మార్గదర్శకుడై, రామాయణం వంటి అమూల్యమైన గ్రంథాన్ని మనకందించిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి

